# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్



మంగళవారం 22 అక్టోబర్ 2024, పేజీలు 08


### అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకునేలా

## చర్యలు తీసుకోవాలి...రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**మంచిర్యాల ప్రతినిధి,21అక్టోబర్, సూర్య మేజర్ న్యూస్ :**

మెదక్-ఆదిలాబాద్-నిజామాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునే అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎం.ఎల్.సి. నియోజకవర్గ పరిధిలోని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, ఎన్నికల అధికారులతో ఓటు హక్కు నమోదుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నికలకు సంబంధించి ఓటు హక్కును పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు నమోదు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి. కొరకు ఫారం-19, పట్టభద్రుల ఎం.ఎల్.సి. కొరకు ఫారం- 18 ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలిపారు. స్వీప్ యాక్టివిటీస్ ప్రారంభించాలని, దివ్యాంగులు, అంధులు, ట్రాన్స్ జెండర్లు, వయోవృద్ధులు, 18 సం॥లు వయస్సు నిండి అర్హత గల వారిని ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు చేయాలని, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కార్యచరణ అమలుపై నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎం.ఎల్.సి. ఎన్నికలకు సంబంధించి ప్రజలకు అవగాహన కలిగించే విధంగా విస్తృత స్థాయి ప్రచారం నిర్వహించాలని, ప్రజల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, కరపత్రాలు పంపిణీ చేయాలని, ఆటోల వెనుక స్లిక్కర్లు ఏర్పాటు చేయాలని, ఆడియో, వీడియో సాధనాల ద్వారా ప్రచారం నిర్వహించాలని, అన్ని కళాశాలల్లో ఓటు నమోదుపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. స్వయం సహాయ సంఘాలతో సమావేశాలు నిర్వహించి ర్యాలీలు, 2కె రన్ కార్యక్రమాలు, షాపింగ్ మాల్స్ వద్ద అవగాహన కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలని, ఆదివాసీ, గిరిజన ప్రాంతాలలో ప్రచారం




నిర్వహించి అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పౌరసంబంధాల అధికారి, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ ద్వారా దినపత్రికలు, ఎలక్ట్రానిక్, కేబుల్ చానళ్ళ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.

అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వీప్ యాక్టివిటీస్పై సమావేశాలు నిర్వహించి ప్రణాళికబద్ధంగా కార్యచరణ అమలు చేయాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సమన్వయంతో



గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలోని నియోజకవర్గాల వారిగా చేపట్టవలసిన కార్యక్రమాలతో కార్యచరణ రూపొందించి పూర్తి స్థాయిలో అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, భూ సేకరణ ప్రత్యేక అధికారి డి.చంద్రకళ, మంచిర్యాల తహశిల్దార్ రఫతుల్లా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తులను

## త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 21 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత



జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కాగజ్ నగర్ మండలం మాలిని గ్రామానికి చెందిన నైతం పరమేష్ తనకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ క్రింద పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దహేగాం మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గిరిజనులు తమకు గిరి వికాస్ పథకం క్రింద బోరుబావులు తవ్వించారని, విద్యుత్ సరఫరా కల్పించి మోటారు పంపులు బిగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ పట్టణం పోచమ్మ బస్తీకి చెందిన దెబ్బటి తన భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెజ్జూరు మండలం మర్తిడి గ్రామానికి చెందిన దాగం శంకర్ బాయ్ తనకు ఒంటరి మహిళ ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం ఈదులవాడ గ్రామానికి చెందిన యువకులు తమ గ్రామంలో తెలంగాణ క్రీడ ప్రాంగణం కొరకు కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని, తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన కొండగుర్ల చంద్రశేఖర్ అవుట్ సోర్సింగ్ పోస్టులను..మిగితా 4లో

## ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరు తమ పేరును నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.**

**నిర్మల్,అక్టోబర్21,సూర్య మేజర్ న్యూస్**

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరు తమ పేరును నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం హైదరాబాదులోని రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం నుంచి ఎమ్మెల్సీ ఎన్నికలు జరగబోవు జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అన్ని అర్హతలు ఉన్న ఉపాధ్యాయులు, పట్టభద్రులు నవంబర్ 6వ తేదీ లోపు ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకునే విధంగా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఓటరు నమోదు కొరకై తీసుకుంటున్న చర్యలను జిల్లాల వారిగా సమీక్షించారు. స్వీప్ ఆధ్వర్యంలో ఓటర్ నమోదు సంఖ్య పెంచేందుకు అవగాహన కల్పించాలన్నారు.

అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ అధికారులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రతి ఒక అధికారి ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో అర్హులైన వారు తమ పేరును నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్వీప్ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. రోజువారీగా ఓటరు జాబితాలో నమోదు చేసుకుంటున్న వారి వివరాలు, ఏవైనా కారణాల చేత ఓటరు జాబితాలో పేరును తిరస్కరించినట్లయితే వాటి వివరాలను తమకు అందజేయాల్సిందిగా ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులకు ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఆర్ఓ భుజంగ్ రావ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సూర్య

మంగళవారం 22 అక్టోబర్ 2024

## సాకడ చౌరస్తాలో ఘనంగా కుమురం భీం వర్ధంతి

**కెరమెరి,21అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసీ పోరాట యోధుడు అమరజీవి కుమురం భీం 84వ వర్ధంతి వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని సాకడ చౌరస్తా వద్ద కుమురం భీం వర్ధంతిని ఆదివాసీలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామం నుండి డప్పు వాయిధ్యాలతో ర్యాలీగా చేరుకొని కుమురం భీం విగ్రహం వద్ద జెండాను



ఆవిష్కరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుమురం భీం విగ్రహానికి పూలమాలు వేసి నివాళులఅర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెందోర్ మోతిరాం, మాజీ జడ్పీటీసీ దుర్పతబాయి, మాజీ వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాం, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెందోర్ ఆనందరావు, మాజీ సర్పంచులు జలపతిరావు, సుమిత్రబాయి, గ్రామ పటేల్లు పెందోర్ దంభిరావు, కుర్సంగా సోంజీ, కనక అంబాజీ, ఆదివాసీ నాయకులు మడవి రఘునాథ్, రాయ్సిడం జంగు, అనక దేవరావు, చాహకటి శ్యాంరావు, సెడ్మకి తుకారాం, పెందోర్ శ్రీనివాస్, వినేష్, సోము, శంకర్, మాలి సంఘం నాయకులు సెండే నారాయణ, వాడై సోనేరావు పటేల్, వాడై శ్రీకాంత్, ఆదివాసీలు, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘంతో లాభాలు - కోడి పిల్లలను పంపిణీ

**సిరికొండ, అక్టోబర్ 21 సూర్య మేజర్ న్యూస్**

మహిళా సంఘాలతో లాభాలు పొందాలని ఎంపీడీవో, రవీందర్ అన్నారు సిరికొండ మండల కేంద్రంలోని సమాఖ్య కార్యాలయంలో సోమవారం మహిళ శక్తి సంఘాం సభ్యులకు కోడి పిల్లలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలతో



అనేక లాభాలు ఉన్నాయి అనేక సంఘాలతో మహిళ శక్తి సంఘంతో వివిధ రకాల లాభాలు పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో



బ్యాంక్ మేనేజర్, ఐకెపి సిబ్బంది సంతోష్ కుమార్, సమైఖ్య సంఘ సభ్యులు సిసిలు వివోలు పాల్గొన్నారు.



### కాంట్రాక్ట్ కార్మికుల జీతాల పెంపు

# ఐఎన్టీయూసీ తోనే సాధ్యం..జనక్ ప్రసాద్

**శ్రీరాంపూర్, అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జీతాల పెంపు, సొంతింటి కల మాతోనే సాధ్యం అని, ఐఎన్టియుసి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఆర్కే 6 గని, గేట్ మీటింగ్ సమావేశంలో, ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు.శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు అధ్యక్షత వహించగా, జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, మొన్నటి వరకు ప్రభుత్వంలో ఉండి, టిఆర్ఎస్ నాయకులు, గుర్తింపు సంఘంగా ఉన్న టి జి బి కే ఎస్ లు, కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరించినారు. సింగరేణి భవిష్యత్ కోసం, కార్మిక హక్కుల కోసం, ఎవరు పనిచేస్తున్నారో కార్మికులు ఆలోచించాలని, సింగరేణి కార్మికుల పెర్క్స్ పై ఇన్కంటాక్స్ రిటర్న్స్, సొంతింటి కళను ఖచ్చితంగా నెరవేరుస్తామని అన్నారు. ఈ నాలుగు ఏండ్లల్లో 6 నూతన బొగ్గు గనులను కూడా తీసుకొస్తమని, మేము మాటలు చెప్పే వాళ్ళం కాదు, చేతలు చేసేవాళ్ళమని అన్నారు.అనంతరం శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబ్ నందు జరిగిన



విలేకరుల సమావేశంలో వివిధ కార్మిక సంఘాల నుండి భారీ సంఖ్యలో ఐ ఎన్ టి యు సి లో చేరిన వారికి జనక్ ప్రసాద్ యూనియన్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి సీనియర్ ఉపాధ్యక్షులు కాంపెల్లి సమ్మయ్య, కేంద్ర ఉపాధ్యక్షులు కలవేణ శ్యామ్, జాతీయ సమితి సభ్యులు భీంరావు, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పైకి కనిపించే అలంకారం కంటే ... లోపల ఉండే గుణం ముఖ్యం

### -లక్షెట్టిపేట సిఐ అల్లం నరేందర్

**జన్నారం, అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్ :**



పైకి కనిపించే అలంకారం కంటే... లోపల ఉండే గుణం ముఖ్యమని, విషం నిండిన బంగారు పాత్ర కన్నా తేనెతో నిండిన మట్టి కుండ విలువైందని లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి హృదయంలో స్థానం సంపాదించడం, మనిషి జీవితంలో అతిపెద్ద విజయమన్నారు. ఇంటిపేరు కలిసిన ప్రతివాడు బంధువు కాదని నువ్వు ఇబ్బందుల్లో ఉన్నావని తెలిసి మీ ఇంటికి తలుపు తట్టిన వాడే అసలైన బంధువన్నారు. మన నుండి వచ్చే ప్రతి ఆలోచన మరో మనిషికి వెలుగు చూపించేదిగా ఉండాలి, కానీ చీకట్లో నెట్టేసేదిగా ఉండకూడదన్నారు. పాపం చేసి సాధించే విజయం కన్నా పుణ్యం చేసి పొందే ఓటమి ఎంతో విలువైందని, నాటిన మొక్క, పెంచుకున్న స్నేహం... రెండు అపురూపమైనవే... అందులో ఒకటి నీడనిచ్చి సేద తీరిస్తే, మరొకటి తోడుగా ఉంటూ మనసును ఉత్సాహంగా ఉంచుతుందన్నారు. అదేవిధంగా ఆశించి జీవించే వ్యక్తిలో నటన ఉంటుంది, కానీ ఆశించకుండా జీవించే వ్యక్తిలో ఆత్మీయత ఉంటుందన్నారు. అలాగే ఆకలి తీరిన తర్వాత గర్వం, ఆస్తులు పెరిగిన తర్వాత అహంకారం, మనిషి పతనానికి నాంది అవుతుందన్నారు. కష్టాల్లో ఉన్నప్పుడు మిత్రుల మనస్తత్వాలు, వృద్ధాప్యంలో ఉన్నప్పుడు బిడ్డల మనస్తత్వాలు, పేదరికంలో ఉన్నప్పుడు బంధువుల మనస్తత్వాలు బయటపడతాయన్నారు. ఆరోగ్యం ఎప్పుడూ మందులతోనే బాగుపడదు, కొన్నిసార్లు మనశ్శాంతితో, ఇంకొన్నిసార్లు స్వచ్ఛమైన చిరునవ్వుతో నయమవుతుందన్నారు. అలాగే మేలుకోరే వారు ఎప్పుడూ ప్రశ్నిస్తూనే ఉంటారు, కానీ నిరంతరం పొగుడుతుంటే మీ కీడు కోరుతున్నట్లేనని, భజన చేసేవారు కాదు, ప్రశ్నించే వారే శ్రేయోభిలాషులు అనే విషయాన్ని ఎప్పటికీ మర్చిపోవద్దన్నారు. సమాజంలో అనేక రకాల మనుషులుంటారని, మనుషుల గుణ గణాలను తెలుసుకొని స్నేహం చేస్తే బాగుంటుందని లేకుంటే ఇబ్బందులు పడే అవకాశం ఉంటుందన్నారు. అలాగే ప్రస్తుత పరిస్థితుల్లో "నేటి బాలలే రేపటి పౌరులు" అనే సామెతను పాటించాలని, ముఖ్యంగా అన్ని రంగాల్లో ముందుండే యువకులు చెడు మార్గాల వైపుకు అలవాటు పడి బంగారం లాంటి జీవితాలను పాడు చేసుకుంటున్నారని దీంతో జన్మనిచ్చిన తల్లిదండ్రులు బాధపడతారనే విషయాన్ని అర్థం చేసుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగితే తల్లిదండ్రుల సంతోషం ఎలా ఉంటుందో అర్థమవుతుందన్నారు.

### తపస్ ఆధ్వర్యంలో

## ఎమ్మెల్సీ నమోదు కార్యక్రమము



**శ్రీరాంపూర్, అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**

కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ నిజాంబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుకు సంబంధించి సోమవారం నస్పూర్ మండలంలోని నస్పూర్ తీగల పహాడ్, సీతారాంపల్లి కేజీబీవీ, ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం, (తపస్) ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నమోదు పారములను, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బండి రమేష్, ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా, తపస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ, రాబోయే మార్చి నెలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు రాబోతున్న తరుణంలో, ఉపాధ్యాయులు అందరూ తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకొని, ఉండాలని కోరారు. అలాగే పిఆర్సి పెండింగ్లో ఉన్న డిఏలు, పెండింగ్ బిల్లులు అన్నింటిని వెంటనే మంజూరు చేయాలని అన్నారు. నాలుగు దశల డిమాండ్లతో ఉద్యమానికి తపస్ పిలుపును ఇచ్చిందని, ఇందులో భాగంగా, మొదటి దశలో ఈ నెల 22వ తేదీ రోజు పాఠశాల స్థాయిలో భోజన విధాన సమయంలో నల్ల బ్యాడ్జి ధరించి నిరసన తెలిపాలని పిలుపునిచ్చారు. తపస్సు ఉద్యమ కార్యచరణ కరపత్రాలను కూడా పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులతో కలిసి విడుదల చేయడం జరిగింది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న డిఏలు వెంటనే విడుదల చేయాలని, తక్షణమే 50% ఫిట్మెంట్తో తెలంగాణ రెండవ పి ఆర్ సి ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న జిపిఎఫ్ సరెండర్, లీవ్ మెడికలు సప్లమెంటరీ జీతాలు, మొదలైన అన్ని రకాల బిల్లులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## కరెంట్ షాక్ తో గేద మృతి

**నిర్మల్ అక్టోబర్ 21,సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ రూరల్ మండలం తల్వేద గ్రామంలో కరెంట్ షాక్ వలన గేదె మృతి చెందింది. తల్వేద గ్రామానికి చెందిన రేగుంట రాజన్నకు చెందిన గేదె మేత నిమిత్తం రతన్ అనే రైతు పొలంలోకి వెళ్లగా ఆ ప్రదేశంలో ఎల్ టి లైన్ విద్యుత్ తీగ తెగిపోవడంతో కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే గేదె మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ 50,000 వరకు ఉంటుందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. విద్యుత్ శాఖ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

సూర్య



# మా గ్రామ ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా చూడండి

## - ఎమ్మార్వో కి తెలిపిన దర్మాజిపేట గ్రామస్తులు

**కడెం,అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని ధర్మాజీపేట గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 214/57, 29 సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూమిని సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని గ్రామ రైతులు కడెం తాసిల్దార్ సుజాత రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం కడెం తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల విభాగంలో ధర్మాజీపేట గ్రామ రైతులు,నాయకులు స్థానిక తాసిల్దార్ కు విన్నవించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమిని రాజకీయ,అధికార పలుకుబడితో కొంత ప్రభుత్వ భూమిని కబ్జాకు పాల్పడ్డారని మొత్తం కబ్జా చేసే ప్రయత్నంలో ఉన్నారని అట్టి ప్రభుత్వ భూమికి హద్దులు




ఏర్పాటు చేసి సంబంధిత కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఎమ్మార్వోను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు,నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# కోతుల మూకుమ్మడి దాడి
# ప్రమాదవశాత్తు ఒకరు మృతి



**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ పట్టణం విద్యానగర్ కు చెందిన బొంగోని లక్ష్మీ, భర్త పేరు గంగాధర్ గౌడ్ అను ఆమె తన ఇంటి ముందర గల రేకుల క్రింద పడుకొని ఉన్న సమయంలో ఒక్కసారిగా కోతులు తన పైకి రావడంతో భయంతో ఆమె ఇంట్లోకి పరిగెత్తగా, ప్రమాదవశాత్తూ కాలు జారీ సిమెంట్ గచ్చు పై పడటం తో ఆమెకు తల వెనుక బలమైన గాయమైనది అని కుటుంబీకులు తెలిపారు. ఆ వెంటనే ఆమె బంధువులు చికిత్స నిమిత్తం ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగ డాక్టర్ లు ఆమెను పరిశీలించి అప్పటికే చనిపోయినదని తెలిపినారు. మృతురాలుకు ఇద్దరు కూతుర్లు మరియు ఒక కొడుకు ఉన్నారు. మృతురాలు భర్త బొంగోని గంగ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఖానాపూర్ ఎస్సై గైక్వాడ్ రాహుల్ తెలిపినారు.

## గంగమ్మ ఒడికి....
## - రంగురంగుల పూలతో పులకించిన రుయ్యాడి

**తలమడుగు అక్టోబర్ 21 సూర్య మేజర్ న్యూస్:**



తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయ పండుగలో మహిళలు ఘనంగా జరుపుకునే.. బతుకమ్మ పండుగను. గత 15 రోజుల గా భక్తిశ్రద్ధలతో పూజించి సోమవారం అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం రుయ్యడి గ్రామంలో ఘనంగా బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాన్ని మహిళలు నిర్వహించారు.. రంగురంగుల పూలతో బతుకమ్మను ఏర్పాటుచేసి భాజ భజంత్రీలతో పురుగు వీధుల గుండా. శోభయామానంగా ర్యాలీగా వెళ్లి స్థానిక బతుకమ్మ వాగు



వద్ద. బతుకమ్మను నిమజ్జనం చేశారు.. అనంతరం మహిళలు. ఆటపాటలతో ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. యువజన సందర్భంగా గ్రామపంచా సిబ్బంది. గ్రామస్తులు ఏర్పాటు చేపట్టారు.

## గ్రామీణ బ్యాంక్ సీతాకోని ఆధ్వర్యంలో ప్యాడుల పంపిణీ

**తలమడుగు అక్టోబర్ 21 సూర్య మేజర్ న్యూస్:**

మా గ్రామ పాఠశాల విద్యార్థులకు ఫ్యాడ్స్ పెన్నులు పంపిణీ చేసిన గ్రామీణ బ్యాంక్ సీతగొంది దేవాపూర్ మాజీ సర్పంచ్ ఫాతిమా అబ్దుల్లా కృతజ్ఞతలు తెలియజేశారు.తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలో సోమవారం రోజు సీతాగొంది గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫ్యాడ్స్ పెన్నులు పంపిన చేసిన మేనేజర్ రాజు సిబ్బంది.వారు మాట్లాడుతూ విద్యార్థులు గ్రామీణ విద్యార్థులు చదువులో రాణించి తల్లిదండ్రుకి ఉపాధ్యాయులకు చదువుకున్న పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ బ్యాంక్ సీతగొంది సిబ్బంది ప్రధానోపాధ్యాయులు గ్రామస్తులు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



## తైక్వాండో రాష్ట్ర పరిశీలకుడిగా రామారావు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**



ఈనెల 23 నుండి 25 వరకు జోగులాంబ గద్వాల జిల్లాలో నిర్వహించే 68వ రాష్ట్రస్థాయి 17 సంవత్సరాల బాలబాలికల టైక్వాండో పోటీలకు రాష్ట్ర పరిశీలకుడిగా రామారావు నియమితులయ్యారు. ఖానాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్న ఎస్. బుచ్చి రామారావును పోటీల పరిశీలకుడిగా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి రాంరెడ్డి ఈమేరకు ఉత్తర్వులు జారీచేశారు. ఆయన నియామకం పట్ల డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఎస్.జి.ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రవీందర్ గౌడ్, పెటా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూక్య రమేష్, భోజన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివిధ క్రీడా సంఘాల బాధ్యులు అభినందించారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు అందజేత

**కడెం,అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలం నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలోని ప్రాథమిక




పాఠశాల లో సోమవారం రోజున పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకి ఆశ్వి ఫౌండేషన్ వారు బుక్స్ పెన్స్ , పెన్సిల్ లను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఫౌండేషన్ వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి చదువులు చదువుకొని, తమ తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరేలా ఉన్నత శిఖరాలకు చేరాలని అన్నారు. ఈ కార్య క్రమం లో ఆశ్వి ఫౌండేషన్ స్థాపకులు భూక్యా రమేష్ , గ్రామా తాజా మాజీ సర్పంచ్ బొడ్డు గంగన్న , అంగన్వాడి మేడం లక్ష్మి ,టీచర్ రాజేందర్ , యూత్ లీడర్ గంధం ప్రభాకర్ , బోగు నరేష్ , తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ క్రైమ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఖానాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడుగా జునైద్ ఖురేషి

**ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 21సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఐబిలో జరిగిన నేషనల్ క్రైమ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ సమావేశంలో ఖానాపూర్ నియోజవర్గం అధ్యక్షుడుగా జునైద్ ఖురేషి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ జమీల్ అహ్మద్,నిర్మల్ జిల్లామేడిపల్లిమండల సభ్యులుగా కుబీర్ ఎన్నికయ్యారు.ఎన్నికకు సంబంధించిన ప్రతాలను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్ వారికి అందజేశారు. జునైద్ ఖురేషి షేక్ ఇమ్రాన్‌కి శవాలు వేసి ధన్యవాదాలు తెలియజేశారు.నిర్మల్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ జుబేర్, ఆర్గనైజేషన్‌కి సంబంధించిన సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రెటరీ ఫిరోజ్, వైస్ ప్రెసిడెంట్ మోహిజ్, జనరల్ సెక్రెటరీ సాజిద్, గోవర్ధన్ పాల్గొన్నారు.

## కంది పంట క్షేత్ర పరిశీలన




**తలమడుగు, అక్టోబర్ 21 సూర్య మేజర్ న్యూస్:**

అదిలాబాద్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో దేవాపూర్, భరంపూర్, పల్సి(బీ) గ్రామాల్లో కంది, పత్తి, అయిల్ పాం పంటల్లో క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డాక్టర్ కె. రాజశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం కందిలో ఆకు ముడత ఆశించిందన్నారు. రాబోయే కాలంలో మారుడు మచ్చల పురుగు, శవ పచ్చ పురుగు ఆశించే ఆవరాలు ఉందన్నారు. వీటి నివారణకు లామ్డా సైహలోరిన్, క్లోరంధ్ర నికిప్రోల్ 80 మిల్లీ లీటర్లు ఎకరానికి పిచికారి చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ మూడు గ్రాములు లీటర్ నీటికి కలిపి మొక్క మొదల్లో పిచికారి చేయాలన్నారు. ప్రస్తుతం పత్తిలో కాయకుళ్లు నివారణకు నైసాన్సిమ్ మిథైల్ 200 మిల్లీ లీటర్లు ఎకరానికి పిచికారి చేసుకోవాలన్నారు. పత్తిలో బుడిద తెగులు నివారణకు అజుకానితిన్, డైఫెనకానజోల్ 200 మిల్లీ లీటర్లు ఎకరానికి పచికారి చేసుకోవాలన్వారు. రబీ అనగలో వితన వద్ద టైకోచర్మ విరిడి 10 గ్రాములు లేదా కార్బాక్సిన్ చైరమ్ మూడు గ్రాములు కేజీ విత్తనానికి కలిపి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.సునీల్, డాక్టర్ జి.శివరరణ్, ఎస్ఆర్ఎఫ్ జి. అనిల్ పాల్గొన్నారు.

## ఆలయంలో దొంగతనంపై సమగ్ర దర్యాప్తు చేయండి- ఎమ్మెల్యే రామారావు పటేల్

**భైంసా టౌన్,అక్టోబర్ 21,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణం నరసింహ నగర్‌లోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో జరిగిన దొంగతనంపై సమగ్ర దర్యాప్తు జరపాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ పోలీసు అధికారులకు సూచించారు. అధికారులతో ఫోన్ మాట్లాడి దొంగతనం జరిగిన విషయమై ఆరా తీశారు. అదే విధంగా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ అవినాష్ కుమార్ తో ఫోన్లో మాట్లాడారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా దోషులను వెంటనే పట్టుకోవాలని కోరారు. ఘటనపై సమగ్రంగా దర్యాప్తు జరపాలన్నారు.



సూర్య
మంగళవారం 22 అక్టోబర్ 2024

# పోలీసు అమరవీరుల సేవలు స్మరించకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

## - రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎం. శ్రీనివాస్







**మంచిర్యాల ప్రతినిధి, 21అక్టోబర్, సూర్య మేజర్ న్యూస్ :**

విధి నిర్వహణలో ప్రాణాలను లెక్క చేయకుండా ప్రజా రక్షణలో ఎల్లవేళలా ముందుండి పోరాడే పోలీసు అమరవీరుల సేవలు స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎం. శ్రీనివాస్ అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమీషనరేట్ ఆవరణలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పెద్దపల్లి డి.సి.పి. చేతనలతో కలిసి గౌరవ వందనం స్వీకరించి విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ వివిధ సంఘటనలో ఉగ్రవాదులచే, అసాంఘిక శక్తులచే పోరాడి అసువులు బాసిన అమరవీరుల ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా 214 మంది పోలీస్ అధికారులు ప్రజా రక్షణలో ప్రాణత్యాగం చేశారని, పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయమని అన్నారు. 1959 అక్టోబరు 21న భారత్-చైనా సరిహద్దున సియాచిన్ ప్రాంతంలోని భూ భాగాన్ని ఆక్రమించేందుకు చైనా రక్షణ బలగాలు యత్నించగా డి.ఎస్.పి. కరమ్సింగ్ ఆధ్వర్యంలో 10 మంది సి.ఆర్.పి.ఎఫ్. జవాన్లు విధులు నిర్వర్తిస్తున్నారని, అక్సాయ్ చిన్ ప్రాంతంలోని హాట్ స్ప్రింగ్ వద్ద జరిగిన పోరాటంలో జవాన్లు అమరులయ్యారని అన్నారు. దేశ రక్షణ కోసం చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి, దేశం కోసం ప్రాణాలు వదిలిన అమర జవాన్ల స్మారకార్థం ప్రతి సంవత్సరం అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నామని, వీరుల రక్తం పారిన ప్రదేశాన్ని పవిత్ర స్థలంగా భావించి అన్ని రాష్ట్రాల పోలీసులు సందర్శించి నివాళులర్పిస్తున్నారని తెలిపారు.



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో, ప్రజల మాన, ప్రాణ రక్షణలో పోలీసు పాత్ర కీలకమైనదని, సంఘవిద్రోహక శక్తులకు వ్యతిరేకంగా పోరాడి తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడే పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. ప్రాణం కంటే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు మరువలేనివని, వారి త్యాగాలను స్మరించుకునేందుకే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. అనంతరం పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎ.సి.పి.లు, మంచిర్యాల, జైపూర్ ఎ.సి.పి.లు, ప్రకాష్, వెంకటేశ్వర్లు, ట్రాఫిక్, టాస్క్ ఫోర్స్ ఎ.సి.పి.లు, సి.ఐ.లు, ఇన్స్పెక్టర్లు, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### ప్రజావాణి ధరఖాస్తులను

## త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు

**మొదటి పేజీ తరువాయి...**

అన్ని ఏజెన్సీలకు సమానంగా కేటాయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కౌటాల మండల కేంద్రానికి చెందిన వెంకటేశ్వర స్వయం సహాయక సంఘం ప్రతినిధులు తమ గ్రామంలో రేషన్ డీలర్ గా వరలక్ష్మి నియమించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం రాంపూర్ గ్రామానికి చెందిన చాపిడి ప్రేమ్ కుమార్ తన కుటుంబానికి ఉపాధి హామీ జాబ్ కార్డు జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కళ్యాణ లక్ష్మి,షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**లోకేశ్వరం,అక్టోబర్ 21,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు మండల ఆయా గ్రామాల కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసన సభ్యులు పవార్ రామారావు పాల్గొని 124 మంది లబ్ధిదారులకు చెక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలతహశీల్దార్,బీజేపీమండల నాయకులు,మాజి సర్పంచులు,ఎంపీటీసిలు,మండల నాయకులు,కార్యకర్తలు,రెవెన్యూ అధికారులు, తదితరులు ఉన్నారు.



### ప్రజల సమస్యలను త్వరితగతిన

## పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా ప్రజావాణి కార్యక్రమమంలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి జన సురక్ష యోజన పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ పథకం వల్ల కలిగే లాభాలను గురించి ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. అర్హులైన లబ్ధిదారులంతా పిఎం విశ్వకర్మ పథకానికి అధిక సంఖ్యలో దరఖాస్తులు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వీలైనంత ఎక్కువమందిని తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఆర్ఓ భుజంగ్ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 21అక్టోబర్, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశంలో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూర్ మండల కేంద్రానికి చెందిన కోరల్ల శ్వేత తాను ఎల్లక్కపేట శివారులో పట్టా భూమి కలిగి ఉన్నానని, ధరణి రికార్డులలో ఇట్టి భూమి అసైన్డ్ భూమిగా చూపుతోందని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బహుజన్ ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షుడు



మొయ్యి వేణుగోపాల్ తన దరఖాస్తులో మందమర్రి పట్టణంలో డా. బి.ఆర్. అంబేద్కర్ భవనం కొరకు కేటాయించిన భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇట్టి భూమి కబ్జాలకు గురి కాకుండా ప్రహరీగోడ నిర్మించాలని కోరారు. కాసిపేట మండలం పెద్ద ధర్మారం గ్రామానికి చెందిన సంకూరి రాజలింగు తనకు కాసిపేట శివారులో ఉన్న పట్టా భూమి మామిడిగూడ చెరువులో ముంపుకు గురైనట్లుగా ఆన్లైన్లో చూపుతోందని, ఈ పొరపాటును సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం పొనకల్సెక్టార్గోండుగూడఅంగన్వాడి కేంద్రంలో సహాయకురాలిగా ఉన్న డి. నాగమణి తాను 5 సంవత్సరాలుగా ఇదే కేంద్రంలో పని చేస్తున్నానని, తనను ధర్మారం అంగన్వాడి కేంద్రానికి బదిలీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్సెట్టిపేట ఇటిక్యాల గ్రామానికి చెందిన బుద్దె పోచయ్య తాను ఉంటున్న ఇల్లు తన పూర్వీకుల నుండి సంక్రమించిందని, ఇట్టి ఇల్లు గల భూమి ఆబాది (గ్రామకంఠం)లో ఉన్నట్లుగా ధ్రువీకరణ పత్రం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్-టి మండలం రైల్వేకాలనీకి చెందిన మల్కారి లక్ష్మి తన అత్తమ్మ తాండూర్ తహసిల్దార్ కార్యాలయంలో వి.ఆర్.ఏ.గా విధులు నిర్వహిస్తున్న సమయంలో అనారోగ్య రీత్యా మృతి చెందారని, తన భర్త కూడా మృతి చెందారని, ఎవరు లేకపోవడంతో తీవ్రమైన ఆర్థిక



ఇబ్బందులతో బాధపడుతున్నానని, తనకు వారసత్వంగా అట్టి వి.ఆర్.ఏ.ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని గర్మిళ్ల శివారుకు చెందిన ఈశ్వర్,శంకర్,మల్లేష్,రాజయ్యలు తమకు గ్రామ శివారులో వ్యవసాయ భూమి ఉందని, ఇట్టి భూమికి వేరువేరుగా పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.దండేపల్లి మండలం నాగసముద్రం గ్రామస్తులు తమ గ్రామ పరిధిలోని చెరువుకు సంబంధించిన భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని సొమ్ము చేసుకుంటున్నారని,ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి నక్షా ప్రకారం చెరువు భూమిని స్వాధీన పరుచుకుని కాపాడాలని దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 21 దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సంస్కృతిక శాఖ డైరెక్టర్

# పుట్టిన రోజు వేడుక కార్యక్రమం



**ఇచ్చోడ అక్టోబర్ 21 సూర్య మేజర్ న్యూస్,**

ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణ మట్టి కళా రూపాలకు పట్టం పట్టి యావత్తు తెలంగాణ సకల కళలకు పునర్ వైభవం నింపుతూ కళాల పట్ల ఎంతో ప్రేమ అనురాగాలతో కళాకారుల పట్ల అపార గౌరవంతో మర్యాదపూర్వకంగా ప్రతి ఒక్క కళాకారుని తన స్వచ్ఛమైన మనసుతో పలకరిస్తూ ప్రతి ఒక్క కళాకారునికి చక్కని అవకాశాలు కల్పిస్తూ వాళ్లకి మంచి చెడుల్లో అన్నదమ్ముల చూసుకుంటూ తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్టల కోసం అహర్నిశలు కృషి చేస్తూ ఆదివాసీ కళారూపాలపై ఎనలేని మమకారం చూపిస్తూ ఆదివాసీ కళని మరియు తెలంగాణ రాష్ట్ర కళారూపాలని యావత్తు ప్రపంచానికి పరిచయం చేస్తూ కొన్ని వేల మంది కళాకారులను తీర్చిదిద్దుతూ ప్రాచిన కళారూపాలను నమ్ముకుని ఉన్న కళాకారులకు ప్రోత్సహిస్తూ కళారూపాలకు ఒక నూతన అధ్యాయంగా నిలుస్తూన్నారు. కావున వారి జన్మదిన వేడుకలలో భాగంగా సోమవారం రోజు ఇచ్చోడ మండల కేంద్రంలో గాల జడ్పీఎస్ఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అన్ని దానాల కంటే గొప్పదనం విద్యాదానం అనే నినాదంతో ఏటువంటి ఆపద పరిస్థితుల్లో ఉన్న అటువంటి వాటికి పరిష్కారం చూపించేది విద్య ఒక్కటే కావున పిల్లలంతా విద్య వైద్య ఆరోగ్య రంగాల వైపు దూసుకెళ్లాలని పిల్లలకు నోట్ బుక్స్ పెన్నుల పంపిణీ కార్యక్రమం నిర్వహించి.. జన హృదయ బాంధవుడు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ కి అలాగే సౌత్ సెంట్రల్ జోన్ కల్చర్ సెంటర్ మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ బోర్డు మెంబర్ డాక్టర్ కే విశ్వకర్మ కి ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం తరఫున అలాగే ఆదివాసీ సమాజం పక్షాన మీకు మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు..ఈ కార్యక్రమంలో ఆదివసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసీ కళాకారుడు కాత్లే శ్రీధర్ కార్యదర్శి ఆనంద్ ప్రధానోపాధ్యాయ రమణారెడ్డి ప్రకాష్ మరియ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో పోలీసుల త్యాగాలు సదాస్మరణీయం...జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 21 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**



విధి నిర్వహణలో పోలీసుల త్యాగాలు మరువలేనివని, శాంతి భద్రతల పరిరక్షణలో అలసట లేకుండా అహర్నిశలు విధులు నిర్వహించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఎ. ఆర్. హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన వేడుకలకు ఎస్.పి. డి.వి. శ్రీనివాస్ రావు, ఇతర పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి హాజరై పోలీసు గౌరవ వందనం స్వీకరించి జిల్లాలో అమరులైన పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎందరో పోలీసు అమరవీరుల త్యాగాల ఫలితంగానే శాంతియుత, స్వేచ్ఛ సమాజంలో సంతోషంగా జీవిస్తున్నామని తెలిపారు. ఎండనక, వాననక ప్రతినిత్యం ప్రజల భద్రత కోసం పోలీసులు పాటు పడుతుంటారని, ఎలాంటి కఠిన పరిస్థితుల్లోనైనా విధులు నిర్వహించడం ద్వారా ప్రజలకు భద్రత కల్పించడంలో పోలీసుల సేవలు మరువలేనివని అన్నారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని, వారి త్యాగాలను, వారిని స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. సమాజంలో మనకు కష్టం కలిగితే ముందుగా గుర్తొచ్చేది పోలీసు అని, నేర పరిశోధనలో పోలీసులు చేస్తున్న పోరాటాలు, వీరోచిత సాహసాలు ప్రజల రక్షణ కోసమేనని అన్నారు. తమ కుటుంబాన్ని, వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి ప్రజల కోసం, ఉద్యోగ నిర్వహణలో జీవితాలు అంకితం చేసి దేశ రక్షణ కోసం అసువులు బాసిన పోలీస్ అధికారులు, సిబ్బందికి జోహార్లు అన్నారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసులు మేల్కొని శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఎండా, వాన, పగలు, రాత్రి అని తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండుగలను కూడా త్యజించి , ప్రజల కోసం జీవించే పోలీసుల త్యాగాలను గౌరవించడం మన కర్తవ్యం అని అన్నారు. ఎస్.పి. మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా అమరులైన ఎందరో పోలీస్ కుటుంబాల త్యాగాల ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న ఈ శాంతియుత సమాజమని, అమరులైన పోలీస్ కుటుంబాలకు ఎల్లవేళలా పోలీస్ శాఖ సహాయ సహకారాలు ఉంటాయని, వారు ఎప్పటికీ కూడా పోలీస్ కుటుంబంలో సభ్యులే అని అన్నారు. దేశవ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది తమ విధులను నిర్వహించే క్రమంలో ప్రాణాలను అర్పించిన అమరవీరులను గౌరవంగా స్మరించుకుంటున్నామని, ప్రతి రోజు ఎన్నో క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటూ, దేశ ప్రజల రక్షణ కోసం తమ జీవితాలను పణంగా పెడతారని అన్నారు.సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించడానికి అహర్నిశలు కృషి చేస్తారని, చాలా సందర్భాల్లో, వారి విధులకు సంబంధించిన క్లిష్ట పరిస్థితులు, తీవ్రవాద దాడులు, ప్రమాదకర సవాళ్లు వంటి వాటిని ఎదుర్కొని



వారు ప్రాణత్యాగం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని, 1959లో లడఖ్ ప్రాంతంలో చైనా దళాలతో జరిగిన ఓ అమానవీయ విరోధ దాడిలో 10 మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని, ఈ ఘటనకు గుర్తింపుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని, అప్పటి నుండి ఇప్పటి వరకు వేలాది మంది పోలీసులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారని అన్నారు. పోలీసు అమరవీరుల త్యాగం చిరస్మరణీయమని తెలిపారు.దేశంలో అమరులైన పోలీసుల పేర్లను చదివి వినిపించి, అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన అనంతరం శోక్ శ్రస్త్ పరేడ్ నిర్వహించి చనిపోయిన పోలీసు అధికారులకు 2 నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం అమరులైన పోలీస్ కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు, పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 22 అక్టోబర్ 2024

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,21సూర్య మేజర్ న్యూస్ :**
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్మెంట్ నేషనల్ లెవల్ మానిటర్స్ సభ్యులు సి. వి. బాలమురళి, కె. హెచ్. సునీల్, గణాంక అధికారి సత్యం, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు లతో కలిసి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు చేపట్టవలసిన కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్మెంట్ నేషనల్ లెవల్ మానిటర్స్ సభ్యులు ఈ నెల 15 నుండి 19వ తేదీ వరకు జిల్లాలోని 4 మండలాలలో ఎంపిక చేసిన 10 గ్రామపంచాయతీలలో పర్యటించి గ్రామాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగిందని, ఆయా గ్రామాలలో కొనసాగుతున్న పనుల వివరాలతో రూపొందించిన నివేదికల ప్రకారం తదుపరి కార్యచరణ రూపొందించి ప్రణాళికబద్ధంగా పనులు నిర్వహించాలని తెలిపారు. గ్రామాల నుండి మండల కేంద్రానికి అనుసంధానమయ్యే బి.టి. రోడ్లు, మరమ్మత్తులు, పెన్షన్, భూగర్భ జల, వంతెనలు, సెగ్రిగేషన్ షెడ్లతో పాటు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఇతర ప్రజా ప్రయోజనకర పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి క్రిషి సంచాయ్ యోజన, ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన పథకాల క్రింద గ్రామాలలో వ్యవసాయానికి సాగునీరు, త్రాగునీరు, గ్రామాలను మండల కేంద్రాలకు అనుసంధానం చేసే అంతర్గత రహదారుల ఏర్పాటుపై అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి, వయోజన విద్య, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, పంచాయతీ శాఖ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో గ్రామీణాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్జి దారుల నుండి ఆర్జీలను స్వీకరించిన

# జిల్లా పాలన అధికారి రాజార్షి షా

**ఆదిలాబాదు టౌన్,21అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**
ప్రజావాణి సందర్భంగా కలెక్టర్ సమావేశ మందిరంలో ఆర్జి దారుల నుండి ఆర్జీలను స్వీకరించిన జిల్లా పాలన అధికారి రాజార్షి షా. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 93 దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు. జిల్లాలోని వివిధ కేంద్రాల నుంచి వచ్చిన ఆర్జీదారులు తమ తమ సమస్యలను కలెక్టర్తో పాటు అదనపు కలెక్టర్ శ్యామల దేవిలకు సమర్పించారు. స్వీకరించిన ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పాఠశాలలను పరిశీలించాలని హాజరు శాతం మెను ప్రకారం భోజనం



వసతులపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

**ఇచ్చోడ ,అక్టోబర్ 21సూర్య మేజర్ న్యూస్**
పశు వైద్యాధికారి డాక్టర్ గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో మండల




కేంద్రం లోని కోకాస్ మన్నూర్ గ్రామంలోని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పశువులలో గాలికుంటు వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను పాడి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది అలాగే గ్రామస్తులు పాల్గొన్నారు.

### బతుకమ్మ చీరలను

# మహిళలందరికీ పంపిణీ చేయాలి

**జన్నారం, అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్ :**
బతుకమ్మ చీరలను మహిళలందరికీ పంపిణీ చేయాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి సులువ జనార్ధన్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు చీరలను



పంపిణీ చేయాలని కేవలం డ్వాక్రా మహిళలకు ఇచ్చి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి సిటీమల భరత్ కుమార్, జిల్లా కార్యదర్శి జాడి గంగాధర్, జిల్లా నాయకులు ఫజల్ ఖాన్, జనుగురు మల్లయ్య, దాసరి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

### జన్నారంలో డ్వాక్రా గ్రూపు మహిళలకు చీరలు పంపిణీ

**జన్నారం, అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్ :**
తెలంగాణ ప్రభుత్వం సరఫరా చేసిన బతుకమ్మ చీరలను సోమవారం జన్నారం పంచాయతీలో గల డ్వాక్రా మహిళలకు స్థానిక నాయకులతో కలిసి ఇందిరా క్రాంతి పథకం ఏపీఎం బుచ్చన్న చీరలను పంపిణీ చేశారు. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ మహమ్మద్ రియాజుద్దీన్, మాజీ సర్పంచ్ నందు నాయక్, మాజీ ఉపసర్పంచ్ అజారుద్దీన్, కార్యదర్శి శ్రీపాల్, సిపి చారి, సిఏలు లక్ష్మీనారాయణ, ప్రకాష్, భాగ్యలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.



# సి ఇ ఆర్ క్లబ్ లో ఫ్యామిలీ డే కార్యక్రమం

**శ్రీరాంపూర్, అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ ఏరియాలోని ప్రగతి స్టేడియంలో గల సి ఈ ఆర్ క్లబ్ లో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సి ఈ ఆర్ క్లబ్ మెంబర్లకు ఫ్యామిలీ డే కార్యక్రమం నిర్వహించినారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, ప్రగతి స్టేడియంలో ఫ్యామిలీ డే నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయమని, ఈ వేడుకలలో ఉద్యోగులు,




వారి కుటుంబ సభ్యులతో, హాజరై వేడుకలలో పాల్గొనడం ఆనందం ఆనందించదగిన విషయమని అన్నారు. ఇటువంటి ఫ్యామిలీ డే వేడుకల వలన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని దీని ద్వారా ఉద్యోగులలో మానసిక ఆనందం కలుగుతుందని అన్నారు. అనంతరం మహిళలకు పిల్లలకు, ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఆటలలో గెలిచిన మహిళలకు, పిల్లలకు, సేవా సభ్యులకు, క్లబ్ సభ్యులకు, జనరల్ మేనేజర్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు రాధాకుమారి, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, డీజీఎం పర్సనల్ అరవిందరావు, పలువురు అధికారులు, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# రైతు వ్యతిరేక చర్యల ప్రభుత్వం పై

# బి ఆర్ ఎస్ పార్టీ నిరసన

**పెంచికల్పేట్,21అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**
పెంచికల్పేట్ మండలంలోని రైతు భరోసా ఎగ్గొట్టిన సీఎం రేవంత్ రెడ్డి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఈరోజు పెంచికల్ పేట్, మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతు భరోసా ఇవ్వలేమని సాక్షాతు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు వాక్యాలను నిరసిస్తూ రైతులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ నిరసన తెలిపింది.ఈ కార్యక్రమంలో పెంచికల్ పేట్ మండల నాయకులు మరియు వివిధ గ్రామాల బి.ఆర్. ఎస్ పార్టీ నాయకులు బిట్టు శ్రీను, బండి మహేష్, తిరుపతి,గంగారాం శేఖర్ రైతులు, యువకులు పాల్గొన్నారు.



రైతుల సౌకర్యార్థం

# పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 21అక్టోబర్, సూర్య మేజర్ న్యూస్ :** 2024-25 సీజన్ పత్తి కొనుగోలు కొరకు జిల్లాలో రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన



సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, మార్కెటింగ్ అధికారి మహ్మద్ షాబొద్దీన్ లతో కలిసి పత్తి కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించేందుకు గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 8 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయని, కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం పత్తి మద్దతు ధర క్వింటాల్కు 7 వేల 521 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, దళారులను నమ్మి మోసపోకుండా రైతులు కొనుగోలు కేంద్రాలలో పత్తిని విక్రయించి లబ్ది పొందాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ జరిగేలా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. పత్తి విక్రయించేందుకు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, ఇతర మౌళిక వసతులు కల్పించడం జరుగుతుందని, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, బ్యాంక్ అనుసంధానం, పత్తి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో తేమ, తప్పు వంటి అంశాలలో పాటించవలసిన నియమాలు, కౌలు రైతుల ఒప్పంద పత్రాలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.

## ఆలయంలో దొంగతనం ప్రభుత్వ వైఫల్యమే

**భైంసా టౌన్,అక్టోబర్ 21,సూర్య మేజర్ న్యూస్**



భైంసా పట్టణంలోని నరసింహ ఆలయంలో జరిగిన దొంగతనం ప్రభుత్వ వైఫల్యానికి పరాకాష్ట అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రావు పటేల్ అన్నారు. ఆదివారం భైంసా పట్టణంలోని నరసింహస్వామి ఆలయంలో జరిగిన దొంగతనం నేపథ్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యం మూలంగా హిందు ఆలయాలపై దాడులు,విగ్రహాల ధ్వంసం నిత్యకృత్యంగా మారిపోయాయని మండిపడ్డారు.

## జీవో నెంబర్ 29ను వెంటనే రద్దు చేయాలి

**ఉట్నూర్,21అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో జీవో నెం29ను వెంటనే రద్దు చేయాలని డిటిఎఫ్ సంఘం నాయకులు కోరారు. సోమవారం ఉట్నూర్ లో డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాముల్ మాట్లాడుతూ.. జిఓ నెం29 వలన రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆ జిఓను వెంటనే రద్దుచేసి జీవో నెంబర్ 55ను అమలు చేయాలన్నారు. అలాగే రాష్ట్రంలో గ్రూప్-1 పరీక్షలను వాయిదా వేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలన్నారు.



# వర్షానికి నేలకొరిగిన వరి పంటలు

**- పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు**

**మందమర్రి, అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్.** ఇటీవల కురిసిన వర్షానికి నేలకు వాలిన వరి పంటలను ఏఈవోలు ముత్యం తిరుపతి, కనకరాజు లతో కలిసి మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సోమవారం మందమర్రి మండలంలోని చిర్రకుంట, పొన్నారం, తిమ్మాపూర్ గ్రామాలలోని వరి పొలాలను పరిశీలించి రైతులకు



తగిన సలహాలు, సూచనలు అందజేశారు. వర్షాలకు వరి పొలాలలో నిలిచిన నీటిని ప్రత్యేక కాలువల ద్వారా వెంటనే బయటకు పంపాలని తెలిపారు. గింజ గట్టిపడే దశలో వరి నేల కొరగడం జరిగిందని, రైతులు నేలకొరిగిన వరి దుబ్బులను నిలబెట్టి కుచ్చులుగా కట్టుకోవడం వలన గాలి వెలుతురు తగిలి వివిధ రకాల బాక్టీరియా, శిలింద్రపు వ్యాధి వంటి కారకాల బారినుండి పంటను కాపాడుకోవచ్చని, ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలని రైతులకు వ్యవసాయ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు బండి యాదగిరి, సిద్దం జనార్దన్, మారిశెట్టి సదానందం, కడియాల రాజయ్య, సురేష్ తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా భీమన్న దేవుడి జాతర వేడుక

**మామడ,అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్**

మామడ మండలంలోని కోరిటికల్ గ్రామంలో కోరిన కోరికలు తీర్చేందుకు కొలువై ఉన్న భీమన్న దేవుడి జాతర సంబరాలు



అంబరాన్నంటాయి. ఆ ఊరి ప్రజలేకాక మారుమూల ప్రాంతాలనుండి భక్తులు మొక్కులు చెల్లించుకొని వెళ్తారు, ఆ ప్రదేశంలో భీమన్న దేవుడిని నమ్మకంతో భక్తిశ్రద్దలతో ఆరాధించి మొక్కితే కోరిన కోరికలు నెరవేరుతాయి అని ప్రజల నమ్మకం తరతరాలుగాకొనసాగుతూ వస్తోంది. ఈ పండగ వచ్చిందంటే ఊరిలో కొత్తగా పెళ్ళైన జంటలు చుట్టాలు పిల్లలు పెద్దలు కొత్త బట్టలు ధరించి పిండివంటలు చేసుకొని ఒక పెద్ద ఉత్సవంగా జరుపుకుంటారు. ఈ పండగ ప్రతీ సంవత్సరం దసరా పండగ తరువాతవచ్చే రెండవ సోమవారం ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

## గంగమ్మ ఒడిలోకి గౌరమ్మ

**బజార్ హత్నూర్.అక్టోబర్21,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని గిర్నూర్లో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు జరిగాయి.గత పదిహేను రోజులుగా తీరొక్క పులతో రోజుకో విధంగా బతుకమ్మను పేర్చి, సాంప్రదాయ నృత్యాలు, కోలాటాలు వేస్తూ, ఆటపాటలతో ఆనందంగా జరుపుకున్నారు.అనంతరం సోమవారం ఆఖరి రోజు ఊరి కోడళ్ళు,ఆడపడుచులు వచ్చి రంగు రంగుల పూలను సేకరించి బతుకమ్మను పేర్చి సాయంత్రం ఊరంతా ఏకమై నృత్యాలు చేస్తూ,కోలాట మదుతూ,ఉరెంగింపుగా వెల్లి పోయిరా బతుకమ్మ పోయి రావమ్మా అంటూ గంగమ్మ ఒడిలోకి గౌరమ్మను సాగనంపారు.



# ప్రజల రక్షణ కోసమే పోలీస్ వ్యవస్థ



**ఉట్నూర్,21అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో పోలీస్ అధికారులు అమరవీరులకు ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఉట్నూర్ డిఎస్పి నాగేందర్ మాట్లాడుతూ.. ప్రజల క్షేమం కోసం పోలీసులు నిరంతరం కఠినమైన విధులను నిర్వహిస్తున్నారని పోలీసుల త్యాగం వెలకట్టలేనిది అన్నారు.

## ఉట్నూర్లో హిందూ సంఘాల నాయకుల నిరసన

**ఉట్నూర్,21అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ ఆలయం వద్ద సోమవారం హిందూ సంఘాల నాయకులు నిరసన తెలిపారు. ఈసందర్భంగా నిరసనలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకుడు రితేష్



రాథోడ్ మాట్లాడుతూ ఇటీవల సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ ఆలయంలో జరిగిన ఘటనకు సంబంధించిన నిందితుడిని కఠినంగా శిక్షించాలన్నారు. అలాగే రాష్ట్రంలో హిందూ దేవాలయాలకు రక్షణ కరువైందని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని హిందువుల దేవాలయాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేసారు. వివిధ హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంగోపాల్ను అభినందించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్**

అటల్ పెన్షన్ యోజన పథకం 2023-24 సంవత్సరంలో జూలై, సెప్టెంబర్ నెలల మధ్య త్రైమాసికంలో జిల్లాలోని అన్ని బ్యాంకుల ద్వారా 2000 పైగా దరఖాస్తులు స్వీకరించి లక్ష్యాన్ని పూర్తి చేసినందుకుగాను, కేంద్ర ప్రభుత్వపు పిఎఫ్ఆర్ డీ ఏ నుంచి అవార్డ్ ఆఫ్ ఎక్సిలెన్స్ ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్ కు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేసి అవార్డు పొందినందుకుగాను జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ను అభినందించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరే విధంగా మరింత ఉత్సాహంతో పనిచేసి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించి, శుభాకాంక్షలు తెలియజేశారు.



సూర్య నేటి దినపత్రిక

మంగళవారం 22 అక్టోబర్ 2024

## ప్రజల ధన మాన ప్రాణాల రక్షణ గురించి అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసులు

## - ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని వుండేది ఒకే ఒక్కడు పోలీస్ - పోలీస్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : జిల్లా ఎస్పి డా.జి.జానకి షర్మిల




**నిర్మల్ అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ అమరవీరుల వారోత్సవాలు కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై అమరవీరుల స్మారకార్థం కాగడాను వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశ సరిహద్దు భద్రతలో సైనికుడు ఎంత కీలకమో,రాష్ట్ర భద్రతలో పోలీసు కూడా అంతే కీలకమని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజావసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు.శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.అక్టోబర్ 21 యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది.ఈ సమరంలో కొంత మంది పోలీస్లు అమరులయ్యారు.విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం.దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇది.1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు.వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్నదే అమరవీరుల దినోత్సవం.వీరమరణం పొందిన త్యాగమూర్తుల కుటుంబాల సంక్షేమాన్ని ,వారికి ఆర్థిక పరమైన ప్రయోజనాలను సర్వస్వం లభింపచేయడం, అయా కుటుంబాలకు మానసిక బలాన్ని అందించటమే పోలీసు అమర వీరులకు మనం అందించే నిజమైన నివాళి పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది, ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు, ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే, పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం, ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే, ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే, అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు, దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు, శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్ళను నియంత్రించడం పోలీసు కర్తవ్యం, అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు. ఈ సందర్భంగా త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాద్యమైనంత తొందరగా పరిష్కరిస్తాం అని తెలిపారు.అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు. అనంతరం పోలీసు వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోలీస్ మరవీరులకు రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఒక్కొక్కరిగా వచ్చి అందరూ అమరవీరుల స్థూపానికి నివాళు లర్పించారు. అనంతరం ఈ సంవత్సరం అమరులైన వారి పేర్లను/ రోల్ ఆఫ్ హానర్‌ను అదనపు ఎస్పీ సూర్యనారాయణ చదివారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సూర్యనారాయణ, భైంసా ఎఎస్పీ అవినాష్ కుమార్ ఐపిఎస్, నిర్మల్ డిఎస్పి గంగారెడ్డి, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు,ఎస్ఐలు,ఆర్.ఎస్ఐలు,డీపీఓ స్టాఫ్, అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు అమర వీరుల ప్రాణ త్యాగం.. నేటి శాంతి ఫలం - బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్



**మందమర్రి, అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్.**

సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం విది నిర్వహణలో తీవ్రవాదులతో, అసాంఘిక శక్తులతో పోరాడి అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, శాంతి స్థాపనకు జరిగిన పోరులో వారి ప్రాణ త్యాగం.. నేటి శాంతి ఫలం.. అని బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ అన్నారు. పోలీసు అమర వీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్ హాజరై పోలీస్ అమరులను స్మరించుకుంటూ స్టేషన్ ఆవరణలోని అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎసిపి రవి కుమార్ మాట్లాడుతూ ప్రజల రక్షణ, ధన, మాన, ప్రాణాల గురించి అహర్నిశలు కృషి చేస్తూ, ప్రాణాలకు తెగించి ఎన్నో త్యాగాలు చేస్తూ వారు అందిస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమని అన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులకు నిరంతరం తోడుగా ఉంటామనీ, దేశ రక్షణలో ప్రాణం కంటే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకుంటూ, సంస్మరణ దినోత్సవం రోజున మృతి చెందిన పోలీసు కుటుంబసభ్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. తీవ్రవాదం, ఉగ్రవాదం, మతతత్వం వంటి విచ్ఛిన్నకర శక్తులతో, నేరాలకు ఘోరాలకు పాల్పడే అసాంఘిక శక్తులతో అనుక్షణం పోరాడవలసి రావడంతో పోలీసు ఉద్యోగం కత్తి మీద సాము లాగా ఎంతో ప్రమాదకరంగా మారిందని తెలిపారు. పోలీసులు నిరంతరం ప్రజా సేవలోనే ఉంటారని, పోలీసులు త్యాగం చేయని రోజు అంటూ ఉండదని సెలవులు పండుగ దినాలు అధిక గంటలు పని చేయవలసి రావడం అవిశ్రాంతంగా పనిచేయడం వంటివి కూడా త్యాగాలే అని అన్నారు. అమరులు చేసిన ప్రాణత్యాగం ఫలితంగా నేడు మనం స్వేచ్ఛగా ఉన్నామని, వారి పోరాట పఠిమను కొనసాగించాల్సిన అవసరం వుందని అన్నారు. పేద ప్రజలు, బాధితులకు సత్వర న్యాయం అందించడం, ధర్మం పక్షాన నిలిచి మెరుగైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేసినప్పుడే వారి త్యాగానికి మనం అందించే ఘనమైన నివాళి అని తెలిపారు. ఈ సందర్భంగా అమర వీరుల సంస్మరణ కార్యమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏసీపీ సర్కిల్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ నివాస క్వార్టర్స్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టును బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, బెల్లంపల్లి సబ్ డివిజన్ సిఐ లు, ఎస్ఐలు, అదనపు ఎస్సై లు, సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో రాణించడం అభినందనీయం

**ఉట్నూర్,21అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

జాతీయస్థాయిలో ఇటీవల నిర్వహించిన ఖోఖో, అథ్లెటిక్స్ క్రీడాపోటీల్లో గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాల విద్యార్థులు పథకాలను



సాధించారు. ఈసందర్భంగా వారిని ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం ప్రాజెక్ట్ అధికారి ఖుష్బూగుప్త ఘనంగా సన్మానించారు. అనంతరం పిఓ మాట్లాడుతూ గిరిజన పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులు జాతీయస్థాయిలో పథకాలను సాధించడం గర్వకారణమన్నారు. క్రీడల్లో ప్రోత్సహించేందుకు విద్యార్థులకూ అన్నీవిధాల సహకారం అందిస్తామన్నారు.

## బాల నాట్య శిరోమణి నేషనల్ అవార్డును అందుకున్న రామకృష్ణాపూర్ చిన్నారి ఎర్రవెల్లి సమీక్ష

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్**

తాడేపల్లిగూడెం బుద్దాల కన్వెన్షన్ హాల్ యందు 24 గంటలు 24 నిమిషాలు 24 సెకండ్ల నాన్ స్టాప్ ప్రపంచ సాహిత్య చరిత్రలో మరో వరల్డ్ రికార్డ్ ప్రపంచ తెలుగు సాహితి కళాజాతర కా ం ్య ( క ్ వ వా న్న



అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవ సంస్థ ఐఎస్ఓ గుర్తింపు పొందిన శ్రీశ్రీ కళావేదిక వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆల్ఫాన్సా కాన్వెంట్ హైస్కూల్లో నిర్వహిస్తున్న సమీక్ష ఆర్ట్స్ అకాడమీకి చెందిన చిన్నారులు పాల్గొన్నారు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ గోదావరి సోషల్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమీక్ష ఆర్ట్స్ అకాడమిక్ చెందిన చిన్నారి ఎర్రవెల్లి సమీక్ష కూచిపూడి జానపద మార్షల్ ఆర్ట్స్ యోగ విద్యలో ప్రదర్శనలు ఇచ్చి విశేష ప్రతిభ కనబరిచి అందరి మన్నలను పొందింది. మల్టీ టాలెంటెడ్ సేవలను గుర్తించిన వరల్డ్ తెలుగు కల్చరల్ పేస్ట్ (ప్రపంచ తెలుగు సాహితీ–కళా జాతర)వారు 24 గంటలు 24 నిమిషాల 24 సెకండ్ల వరల్డ్ రికార్డు కార్యక్రమంలో "బాల నాట్య శిరోమణి" పురస్కారంను, నేషనల్ అవార్డును ఎర్రవెల్లి సమీక్ష కు అందజేసి జ్ఞాపిక శాలువాతో ఘనంగా సత్కరించారు. అకాడమీకి చెందిన చిన్నారులు ఎన్ అశ్లేష, పి అనుశ్రీ, పి అమూల్య, డి దీక్షిత,డి శ్రీవైష్ణవి, బి అక్షయ, వీరికి ప్రపంచ సాహిత్య చరిత్రలో మరో అవార్డు రికార్డ్ జ్ఞాపిక శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, శ్రీశ్రీ కళావేదిక కన్వీనర్ కొల్లి రమావతి, ప్రధాన కార్యదర్శి పార్థసారథి, తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, సాంస్కృతిక నాటక పరిషత్ అధ్యక్షుడు బుద్దాల రామారావ్, సమీక్ష ఆర్ట్ అకాడమీ చైర్ పర్సన్ ఎర్రవెల్లి మెర్సీ రాణి,మాస్టర్ జె అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## అరెస్క్యూ పోటీల్లో ప్రతిభ కనబరిచిన సభ్యులను అభినందించిన జిఎం

**మందమర్రి, అక్టోబర్ 21, సూర్య మేజర్ న్యూస్.**

ఇటీవల జరిగిన జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలలో ఏరియాలోని రెస్క్యూ సభ్యులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రెస్క్యూ సభ్యులను ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ అభినందించారు. సోమవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిఎం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రామగుండం 2 ఏరియాలోని రెస్క్యూ స్టేషన్ ఆవరణలో ఈ నెల 15 నుండి 17 తేదీలలో ఆర్ జి –2 ఏరియాలోని రెస్క్యూ స్టేషన్ ఆవరణలో జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలు నిర్వచించడం జరిగిందని, ఈ పోటీల్లో ఏరియాకు బెస్ట్ ఇన్ ఫస్ట్ ఎయిడ్, బెస్ట్ సెకండ్ రెస్క్యూ రికవరి, ఓవరాల్ మూడవ బహుమతులను సాధించిన సందర్భంగా రెస్క్యూ సభ్యులను అభినందించారు. రెస్క్యూ సభ్యులు ఇదే ఒరవడిని కొనసాగిస్తూ రానున్న రోజుల్లో సంస్థకు ఉత్తమ సేవలందించాలని ఆకాంక్షించారు.



అనంతరం రెస్క్యూ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. దన్బార్ లో జరుగు ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీలు–2024 కి ఏరియా బి.పి.ఎ రీజియన్ రెస్క్యూ స్టేషన్ నుండి కె.గణేష్ రామన్, సాంబ శివుడు పాల్గొననుండగా వీరికి శిక్షణ ఇచ్చిన టీం సభ్యులు రెస్క్యూ బ్రిగేడ్ మెంబర్ టి సంపత్, శ్రీరామ్, జె.వెంకటేష్, ఎన్ మనోహర్ లను జిఎం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఎం.ఆర్.ఎస్ (బి.పి.ఎ రీజియన్) ఇన్చార్జి ఎ రాంమోహన్, డివైపిఎం మైత్రేయ భందు, టీం కెప్టెన్, కె గణేష్ రామన్, రెస్క్యూ బృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.